# Telangana Council of Higher Education

Masab Tank, Hyderabad-28

**పత్రికా ప్రకటన**

తేది. 30.08.2024

తేది. 29.08.2024 న తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి, సెక్రెటరీ, ప్రొ.శ్రీరాం వెంకటేష్, UGC చైర్ పర్సన్ ప్రొ. జగదీష్ కుమార్ గారిని కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య అభివృద్ధి గురించి వివరించారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిద యునివర్సిటీలు, కళాశాలలు వాటి ఎన్రోల్ మెంట్ అనే విషయలపై పూర్తిగా వివరించడం జరిగినది. వాటితో వాటు వివిద అడ్మిషన్ ప్రక్రియలో జరుగుతున్నటువంటి అనేక అంశాలను కూడ చర్చించడం జరిగింది అది డోస్ట్ నుండి పి.హెచ్.డి. అడ్మిషన్ ప్రక్రియవరకు ఉన్నటువంటి అంశాలు అట్లాగే డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అడ్మిషన్ సిస్టలో వచ్చిన మార్పులను కూడ వారి దృష్టికి తీసుకురావడం జరినది. వీటితో పాటు వివిద రాష్ట్రాలకు సంబంధించినటువుంటి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్స్ మరియు ఓపెన్ యునివర్సిటి స్టడి సెంటర్స్ ను ఎస్టాబ్లిష్ చేసి విద్యార్థులకు అడ్మిషన్లు పొందటం వల్ల వారి యొక్క సర్టిఫికేట్ల కు రికగ్నిషన్ లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటునటువంటి విషయాన్ని కూడ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయం పై UGC చైర్మన్ గారు చాల సమయాన్ని కేటాయించి సానుకూలంగా స్పందించారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలోని సంబందిత అధికారులను కలిసి తెలంగాణలో ఇప్పటికీ అప్రూవల్ పెండింగ్ వున్న లా కళాశాలల గురించి వివరించడం జరిగింది, దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే అప్రూవల్ ఇవ్వడానికి అంగీకరించారు.

అలాగే AICTE చైర్ పర్సన్ ను కలవడం జరిగింది, వారితో తెలంగాణలో వున్నటువంటి సాంకేతిక పరమైనటువంటి ఎడ్యుకేషన్ సిస్టమ్ పైన ప్రధానంగా ఇంజనీరింగ్ కళాశాలలు, ఎన్రోలెమెంట్ అందులో వున్నటువంటి చాలెంజెస్ చర్చించడం జరిగింది. AICTE చైర్ పర్సన్ తో పాటు చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ డా. బుద్దా చంద్రశేఖర్ గారితో కూడ చర్చించడం జరిగినది వారి ద్వార తెలంగాణ లో పెరుగుతున్నటువంటి ఇంజనీరింగ్ అడ్మిషన్ ఎన్రోల్మెంట్ ను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు కావల్సినటువంటి ఒక నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను పెంపొందించడం, అట్లాగే ఇంటర్నషిప్స్, ప్రాజెక్స్ కల్పించెటువంటి విషయాలపట్ల వారితో చర్చించడం జరిగింది. వీటిపై చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ చాల సానుకూలంగా స్పందించి దేశంలో వున్నటువంటి అనేక పరశ్రమలలో విద్యార్థులకు ఇంటర్నషిప్స్, ప్రాజెక్స్ కల్పించడానికి కావలసినటువంటి స్ట్రాటజీస్, మ్యాపింగ్ చేయడానికి వారు సిద్దంగా వున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా AICTE చైర్ పర్సన్ గారిని అట్లాగే చీఫ్ కోర్డినేటింగ్ ఆఫీసర్ ను రాష్ట్రంలో వున్నటువంటి వివిద ఇంజనీరిగ్ కళాశాలను ఉద్యేశించి, ఇంజనీరింగ్ కళాశాలల విద్య అభివృద్ది, ఉపాది అవకాశాల గురించి ఏర్పాటు చేసే ఒక రోజు మీటింగ్ కు రావాలని అహ్వానించడం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించారు.

సం/-

సెక్రటరి

తెలంగాణ ఉన్నత విద్యామండలి